మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

2.2.2025
ఆదివారం Sunday
సంపుటి (Volume): 09
సంచిక (Issue) : 293
పేజీలు : 8
Pages : 8
Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదం
ఇప్పటి వరకు ఏం జరిగిందంటే?



.. వివరాలు 7లో



## ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

.. 2లో



# ₹50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

## దేశమంటే మనుషులోయ్ గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం

వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..
12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
రైతుల కోసం మరో కొత్త పథకం
కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా

- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, జనతా న్యూస్:** వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్ 2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.

మిగతా 2 లో

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం
రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

## దేశ ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

02



02

## తెలంగాణకు గాడిద గుడ్డు
బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్



03

## ఇలాంటి బడ్జెట్ చూడలేదు
- మోదీ, ఆర్థిక మంత్రికి బండి ధన్యవాదాలు

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం
### మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్



**హైదరాబాద్, జనతా న్యూస్:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు.

మిగతా 2 లో

## బీజేపీతో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం
- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్‌పై ఘాటుగా స్పందించిన కేటీఆర్



.. వివరాలు 2లో



## అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం
నేడు వసంత పంచమి

04



## సైబర్ నేరాలకు అడ్డాగా వనపర్తి జిల్లా
జిల్వాలకు అలవాటుపడి సైబర్ నేరాలు
అధిక ఆశ చూపి అమాయకులకు వల
31మందిని అరెస్టు చేసిన పోలీసులు

.. వివరాలు 2లో

## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్



03

- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ



04

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు
- ఎన్‌కౌంటర్‌లో 8మంది మావోయిస్టుల హతం

## ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో పోటీ
భారత్‌లోనూ 500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్




04

# ఇదో దివాళాకోరు బడ్జెట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 :** బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేంద‌ప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవ-య్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది' అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1 :** వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినెట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

## తెలంగాణకు గాడిద గుడ్డు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.

## తెలంగాణకు తీరని అన్యాయం

### ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం.. మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఫిబ్రవరి1 :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# ₹ 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్



మొదటి పేజీ తరువాయి

వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్‌ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. వేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్‌కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటీల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

# దేశ ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్





- దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మొదటి పేజీ తరువాయి



కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్ద పీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జె ట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలిం చడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు

- కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికి బడ్జెటే సాక్ష్యం
- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు : కేంద్ర మంత్రి బండిసంజయ్



హైదరాబాద్,ఫిబ్రవరి1 : కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడించారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.

# బీజేపీతో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి1 :** జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ట్విట్టర్‌కు, టిక్‌టాక్‌కు తేడా తెలియని రేవంత్



## రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** రాష్ట్రంలో ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని వాడు, పాలన చెయ్యమంటే ఫాల్తూ మాటలు, పాగల్ మాటలు మాట్లాడుతూ, అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవనలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ పెట్టి తెలంగాణ ప్రజల చేత తన్నించుకొన్నడని, మీరు పెట్టిన సర్వేలోనే ఓట్లు పడేసరికి రేవంత్‌రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు. నిన్న షాద్ నగర్ మీటింగ్‌లో ఫ్రస్టేషన్ తో ఊగి పోతూ ఎప్పటిలాగే ఆ కంపునోరుతో అవే అబద్ధాలు అవే సంస్కారం లేని మాటలు అదే బూతులు మాట్లాడిండని ఆయన మండిపడ్డారు. అందుకే నిన్న ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి గా కాకుండా బూతుల రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన విమర్శించారు. నేను మాట తప్పే, మడమ తిప్పే రకం కాదు అన్నవు రేవంత్ రెడ్డి? మరి రుణమాఫీ నేను రాగానే డిసెంబర్ 9 నాడే చేస్తా అన్నదేవడు ? తర్వాత తెలంగాణ లో ఉన్న దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి ఆగస్టు 15 లోపు చేస్తా అన్నదెవరు? తర్వాత మళ్ళీ దసరా లోపు అన్నదెవరు? రేవంత్ రెడ్డి పూర్తీ అయ్యిందా? రుణమాఫీ నేటికి 4 విడుతలుగా వేసినా కూడా మీ లెక్కల ప్రకారం ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. మా లెక్కల ప్రకారం ఇంకా 30 లక్షల మందికి కాలేదు. ఇది మాట తప్పుడు కాదా ? అని రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు ప్రశాంత్ రెడ్డి. ఇచ్చినావ రేవంత్ రెడ్డి ? తర్వాత మాట మార్చి జనవరి 26 న టిక్.టిక్ అన్నదెవరు వినిపించిందా టిక్ టిక్ ? ఇప్పుడు మళ్లీ 31 అంటున్నదెవరు..ఇది మాట తప్పుడు కాదా అని వేముల ప్రశాంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో

# సిఎం రేవంత్

## రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం

**హైదరాబాద్,ఫిబ్రవరి1 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మె-ంత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

# మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

### పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
### వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ది చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ది చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ది తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ది చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ది చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ది పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

### దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
### ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
### నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం : హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి1:** దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.





## ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే

# చర్యలేవీ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుముతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్పి ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.



# అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం

## నేడు వసంత పంచమి

**బాసర, ఫిబ్రవరి 1:** మాఘమాసం మొదలైంది. ఈ నెలలోనే చదువుల తల్లి సరస్వతి పుట్టిన రోజు వచ్చింది. అయితే వసంతపంచమి కూడా ఏ తేదీ అన్న మీమాంస ఏర్పడింది. ఈ ఏడాది వసంత పంచమి ఫిబ్రవరి2వ తేది వచ్చింది. ఆ రోజును వసంత పంచమి అంటారు. హిందూ మతానికి చెందిన చదువుకునే పిల్లలు వసంతపంచమి రోజు సరస్వతి దేవిని పూజిస్తారు. కొత్తగా చదువులోకి అడుగుపెట్టేవారికి ఆరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇందుకోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం 5వ తిథిన వసంత పంచమి జరుపుకుంటాం. క్రోధినామ సంవత్సరంలో వసంత పంచమి ఘనంగా జరుపుకుంటున్నారు. సరస్వతీదేవిని విశేషంగా పూజించి, ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, వారు ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారు. ధృక్ పంచాంగం ప్రకారం .. ఫిబ్రవరి 2 ఆదివారం మధ్యాహ్నం నుంచి పంచమి తిథి మొదలైంది.. ఫిబ్రవరి 3 సోమవారం ఉదయం 10.15 వరకు మాత్రమే ఉంది. సూర్యోదయానికి తిథి పరిగణలోకి తీసుకుంటాం కాబట్టి..వసంతపంచమి ఫిబ్రవరి 3 సోమవారమే జరుపుకోవాలని కొందరి వాదన. అక్షరాభ్యాసాలు నిర్వహించేవారు, ప్రత్యేక పూజలు చేసేవారు ఫిబ్రవరి 3 వతేదిఉదయం పది గంటల లోపే ముగించుకోవాలని పండితులు సూచిస్తున్నారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాంతులు అవుతారని భక్తుల నమ్మకం. అందుకే వసంత పంచమి ఘడియల్లో అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. . ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు

# తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

● 4న రథసప్తమి వేడుకలు ● 4వ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు



**తిరుమల,ఫిబ్రవరి 1 :** తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

# ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో పోటీ

## భారత్‌లోనూ 500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 :** ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చి, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్సలెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్ట్స్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# సైబర్ నేరాలకు అడ్డాగా వనపర్తి జిల్లా

## జల్సాలకు అలవాటుపడి సైబర్ నేరాలు
## అధిక ఆశ చూపి అమాయకులకు వల
## 31మందిని అరెస్టు చేసిన పోలీసులు

**వనపర్తి, ఫిబ్రవరి 1 :** వనపర్తి జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓ చిన్న జిల్లా. గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతం సైబర్ మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వినడానికి ఆశ్చర్యకరంగానే ఉన్నపట్టికీ ఇది నిజం. కొంతమంది చదువును మధ్యలో ఆపేసిన యువకులు ఈజీ మనీ, జల్సాలకు అలవాటు పడి ఏకంగా దుస్సాహాసమే చేశారు. అంతేకాదు ఆ విషపు అలవాటును ఇంకొంతమందికి అంటించి అమాయక ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. ఇటీవల వనపర్తి జిల్లాలో సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. లోతుగా దర్యాప్తు చేస్తే స్థానికంగా ఉంటున్న యువతే ఈ సైబర్ క్రైమ్‌లకు పాల్పడుతున్నట్లు తేలడం పోలీసులను ఆశ్చర్యానికి గురిచేసింది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాల యువత ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వీరిపై నిఘా పెట్టి ఇప్పటి వరకు 31మంది సైబర్ నేరస్తులను అరెస్టు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్సాలకు అలవాటుపడిన నిరుద్యోగ



యువతను ఎంపిక చేసుకొని ఈ తరహా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. విలాసవంతమైన జీవనాన్ని అలవాటు చేసి సైబర్ నేరాల రొంపిలోకి దింపుతున్నట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కోల్ కత్తా, ఢిల్లీ, పాట్నా, యూపీ, రాజస్థాన్ ప్రాంతాలకు వెళ్లి కొంతమంది యువకులు సైబర్ మోసాలపై ట్రైనింగ్ తీసుకున్నారు. అంతేకాకుండా స్వస్థలాలకు వచ్చి మరికొంతమంది యు-ువకులకు శిక్షణ ఇచ్చి వారి వద్ద నుంచి కొంత కమీషన్లు తీసుకుంటున్నారు. వీరంతా ధ్వని, ముద్ర పథకాలు, ఇతర బ్యాంకులు, యాప్‌లలో పెట్టుబడులు, ప్రాసెసింగ్ ఫీజులు అంటూ అమాయక ప్రజలకు వల వేస్తున్నారు. వారిని మాటల్లో పెట్టి ఖాతాల్లోని నగదును స్వాహా చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం నమోదైన సైబర్ మోసం కేసులను రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహకారంతో వనపర్తి జిల్లా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అందులోనే ఈ లోకల్ సైబర్ ముఠా తెరపైకి వచ్చింది. ఒక్కరు కాదు ఇద్దరు కాదు తవ్వుతున్న కొద్ది పదుల సంఖ్యలో మోసగాళ్లు పోలీసులకు చిక్కారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాకు చెందిన 31మంది సైబర్ నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా చాలా మంది యువకులు ఈ సైబర్ ఊబిలో చిక్కుకొని నిందితులుగా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇక అరెస్టు అయిన వారు కేవలం ఈ సైబర్ నేరాలతో లక్షల రూపాయలు వెనకేసినట్లు భోగట్టా. పలువురు నిందితులు కార్లు, భూములు, జేసీబీ, భవనాల రూపంలో ఆస్తులు సైతం కూడగట్టుకున్నారు. మొత్తంగా కోట్ల రూపాయల అమాయక ప్రజల ధనాన్ని మింగేశారు నిందితులు. ఇక మొత్తం సైబర్ కేసులకు సంబంధించి పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటూ యువతకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్‌లు ఇస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లంటే ఎక్కడో నార్త్, ఈశాన్య రాష్ట్రాల్లోని వారు అనుకుంటాం. కానీ వనపర్తి జిల్లా వంటి గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది యువత ఈ తరహా మోసాలకు పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. వేర్లతో సహా ఈ సైబర్ ముఠాను తొలగించకపోతే అమాయక ప్రజల ధనన్ని కొల్లగొడుతూనే ఉంటారు.



# దండకారణ్యంలో మరోమారు కాల్పులు

**రాయపూర్, ఫిబ్రవరి 1 :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# ధ్రువపత్రాలకై విద్యార్థుల తిప్పలు

**అలసత్వం వహిస్తున్న తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది.**

**ధ్రువపత్రాల తక్షణ జారీకై అధికార సిబ్బందికి మెమోరండం సమర్పించిన అఖిలపక్షం నాయకులు.**



జనత న్యూస్ బెజ్జంకి : మండల తాసిల్దార్ సిబ్బందికి శనివారం మండలంలోని వివిధ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో,కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాల జారీలో అలసత్వం వహిస్తూ, జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ మెమోరండం కార్యాలయ సిబ్బందికి సమర్పించినట్లు అఖిలపక్ష నాయకులు వారు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్షం మరియు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు గురుకుల పాఠశాల అర్హత పరీక్షకై కావలసిన సంబంధిత పత్రాలను సరైన సమయంలో వారికి ఇవ్వకుండా, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తుందని, విద్యార్థులు సరైన సమయంలో అర్హత పరీక్షలకు అప్లై చేయలేకపోతున్నారని ఆరోపించారు. అవసరం లేని నిబంధనలు పెట్టి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా, కుల, ఆదాయ ధ్రువపత్రాలను జాప్యం లేకుండా జారీ చేయాలని కార్యాలయ సిబ్బందికి మెమొరండం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు ఉప్పులేటి బాబు, బొర్ర సురేష్ కుమార్, బోనగిరి ప్రభాకర్, సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శ రాములు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొత్త రాజకుమార్, నాయకులు ఉప్పులేటి శ్రీనివాస్, బోనగిరి నవీన్, తాడిచెట్టు భూమయ్య, మహంకాళి బాలయ్య, మోదుంపల్లి రాజు, విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రుల బృందాన్ని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్



**కరీంనగర్ జనతా న్యూస్:** మెదక్-నిజామాబాద్- కరీంనగర్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తీసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను, మంత్రుల బృందాన్ని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు, అందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన మంత్రులకు నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తే తప్పక విజయం సాధించి తీరుతానని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. నరేందర్ రెడ్డి కలిసిన వారిలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పాటు జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుదిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు సవతి తల్లి ప్రేమ చూపించిన కేంద్రం

**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



జనత న్యూస్ బెజ్జంకి : కేంద్రం ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను విమర్శిస్తూ, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే మోడీ ప్రభుత్వం , రాష్ట్రానికి సరైన కేటాయింపులు చేయకుండా నిరాశపూరితమైన బడ్జెట్ కేటాయింపులు చేసి, రాష్ట్ర ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపించిందని విమర్శించారు. బిజెపి మరియు వారి కూటమి ప్రభుత్వాలకు బడ్జెట్ లో పెద్దపీట వేసిందన్నారు. ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆదాయం పంపిస్తే, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని తీవ్ర అన్యాయం చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి మంత్రులు, నాయకులు కేంద్రం నుండి రాష్ట్ర అభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఐలేని శ్రీనివాస్ రెడ్డి



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి సామాజిక దృక్పథం తో అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాలుపంచుకుంటూ మంచి మనసు చాటుతున్నారు. అందులో భాగంగా ఇల్లంతకుంట మండలంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో మండలానికి చెందిన నవ యువ క్రికెట్ యూత్ క్రీడా కారులకు శనివారం జెర్సీలు ప్రధానం చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య, టెంపుల్ డైరెక్టర్ ధోనే శ్యామ్ రావు, ఎలిగే సతీష్, మిట్టపల్లి చెన్నారెడ్డి , బుర్ర శ్రావణ్ గౌడ్, రొల్ల శ్రీకాంత్, తిప్పారం మహేష్, దుమ్మాల సురేష్, దొడ్ల ప్రశాంత్, టీం కెప్టెన్ రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల ప్లాట్ల సమస్యపై స్పందించిన ప్రణవ్

**వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ**

(కోరెం సుధాకర్ రెడ్డి జనతా న్యూస్ ప్రతినిధి హుజురాబాద్)

హుజురాబాద్ పట్టణంలో పాత్రికేయుల ప్లాట్ల సమస్యపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ శనివారం స్పందించారు. తమకు కేసీ క్యాంపులో కేటాయించిన ప్లాట్లపై కొందరు కేసులు వేసిన నేపథ్యంలో పాత్రికేయులు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అటు ప్రభుత్వం గానీ, ఇటు అధికార పార్టీ గానీ స్పందించకపో వడంతో వార్తలను బహిష్కరించాలని నిర్ణయించారు. గత ఐదు రోజులుగా పాత్రికేయులు తమ ప్లాట్ల విషయమై ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. కాగా శనివారం ప్రణవ్ స్థానిక ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తాను సున్నితమైన పాత్రికేయుల సమస్యను వారం రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. కాగా ప్రణవ్ నిర్ణయం పై పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రణవ్ తో చర్చించిన వారిలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కాయిత రాములు, గడ్డం ధర్మారెడ్డి, కోరం సుధాకర్ రెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి, మామిడి రవీందర్, సురేందర్, పరంకుశం కిరణ్ కుమార్, మక్సూద్, భరణి, రాజు, సతీష్ తదితరులు ఉన్నారు.

## ప్రతీ బడ్జెట్‌లో నిర్మలదీ ప్రత్యేకతే

**మధుబని డిజైన్ సారీలో ఆకట్టుకున్న ఆర్థికమంత్రి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 :** బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో నిర్మలమ్మ ప్రత్యేకతే వేరు. నిర్మలమ్మ ఈ సారి ఎలాంటి చీర ధరించి బడ్జెట్ సమర్పిస్తారో అని ఆసక్తిగా ఎదురుచూస్తారు. వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టి ఇది వరకూ మరే ఆర్థిక మంత్రికి లేని రికార్డును ఖాతాలో వేసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. మరో విషయంలోనూ తన ప్రత్యేకతను కొనసాగిస్తున్నారు. బడ్జెట్ సమర్పించిన ప్రతిసారీ భారతీయ సంప్రదాయ ఔన్నత్యం ప్రతిబింబించేలా సంప్రదాయ చేనేత చీరలు ధరించి అందరినీ కట్టిపడేస్తున్నారు. ఈసారి కూడా ఒక మధుబని అనే అరుదైన కళను చీర ద్వారా దేశ ప్రజలకు పరిచయం చేశారు. దీంతో ఈ చీరను గిఫ్ట్‌గా ఇచ్చిన దులారీ దేవీ పేరు కూడా ఇప్పుడు మార్మోగిపోతోంది.. ఎప్పట్లానే ప్రత్యేకమైన చేనేత చీర ధరించి ఫిబ్రవరి 1న 2025-26 సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. బడ్జెట్ లోని అంశాలతో పాటు వస్త్రధారణ కూడా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సాంప్రదాయ పసిడి

అంచు గల క్రీమ్ కలర్ చేనేత చీర, ఎరుపు రంగు బౌ జ్ ధరించి ఆకర్షించారు. చీరపైన ఉన్న మధుబని డిజైన్ అందరినీ కట్టిపడేసింది. 2021 పద్మశ్రీ అవార్డు గ్రహీత దులారీ దేవి బహూకరించిన చీరను ధరించి మధుబని కళ ప్రాశస్త్యం దేశ ప్రజలకు చాటిచెప్పారు. మధుబని కళ అంటే ఏమిటా అని ఫ్యాషన్ ప్రియులు ఇప్పుడు తెగ వెతికేస్తున్నారు. భారతీయ చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. బీహార్‌లోని మిథిలా నగరానికి చెందిన మరుగునపడిన అరుదైన చేనేత కళల్లో మధుబని కళ ఒకటి. ఈ సాంప్రదాయ జానపద కళలో అందంగా, సున్నిత దారాలు, ఆకర్షణీయమైన రంగులతో చీరపై పూలు, ప్రకృతి, పురాణాలు, రేఖాగణిత డిజైన్లు రూపొందిస్తారు. ఓ సందర్భంలో మధుబని కళలో నైపుణ్యానికి గుర్తుగా 2021లో పద్మశ్రీ అవార్డు అందుకున్న దులారీ దేవిని మిథిలాలో కలుసుకున్నారు నిర్మలమ్మ. అప్పుడామె ఆర్థిక మంత్రికి మధుబని చీరను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆమె కోరిక మేరకు 2025-26 బ్జడెట్ సమర్పించేటప్పుడు అందమైన మధుబని మోటిఫ్ బోర్డర్ చీరను ధరించినట్లు తెలుస్తోంది.

## ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఏ.బీ.

**రెండేళ్లపాటు పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు**

**అమరావతి,ఫిబ్రవరి 1 :** ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ.బీ. వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ శనివారం జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం.. ఏబీ వెంకటేశ్వరరావుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది. అందులో భాగంగా ఆయనను రెండుసార్లు సస్పెండ్ చేసింది. ఒకసారి ఆయన న్యాయస్థానంకు వెళ్లి.. ఊరట పొందారు. మరో సారి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లి ఊరట పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు రిటైర్మెంట్ సమయంలో ఆయనకు పోస్టింగ్ సైతం ఇవ్వలేదు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ క్రమంలో రిటైర్మెంట్ అయ్యే ఒక్క రోజు ముందు ఆయన పోస్టింగ్ పొందారు. ఆ మరునాడు ఆయన రిటైర్ అయ్యారు. అయితే సస్పెన్షన్ సమయంలో రావాల్సిన బకాయిలను సైతం ఏబీ వెంకటేశ్వరరావుకు విడుదల చేయాలంటూ ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు సైతం జారీ చేసింది. తాజాగా ఆయన్ని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషణ్ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. 2014-2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావు ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. 2019 జూన్‌లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అనంతరం ఏబీవీని ఆ పోస్టింగ్ నుంచి తప్పించింది. ఆ తర్వాత ఆయన ఏరోస్టాట్, యూఏవీ భద్రత పరికరాల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారంటూ సదరు ప్రభుత్వం ఆరోపించింది. ఆ క్రమంలో 2020, ఫిబ్రవరిలో ఆయన్ని సస్పెండ్ చేసింది. దీంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. తాను ఎలాంటి అక్రమాలు చేయలేదని కోర్టుకు వివరించారు. 2022లో ఆయనపై కోర్టు సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆదేశించింది.

## ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

**మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి : నిరంజన్‌రెడ్డి**



**జోగులాంబ గద్వాల,ఫిబ్రవరి 1 :** కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కనీసం పంటలక మద్దతు ధర కూడా లభించడం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్లు మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.

## న్యాయం కోసం ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ధర్నా

**పెద్దపల్లి,ఫిబ్రవరి 1 :** ప్రియుడి ఇంటి ముందు న్యాయం కోసం ప్రియురాలు ధర్నాకు దిగిన సంఘటన శనివారం ధర్మారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మేడారంకు చెందిన ఆవుల శిరీష, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్‌తో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. తరువాత వారి పరిచయం ప్రేమ గా మారింది. కొన్ని రోజులు కలిసి మెలిసి తిరిగారు. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి శిరీష వెంకటేష్ ఇంట్లోనే ఉంటుంది. వీరికి రెండేళ్ల పాప కూడా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని మభ్యపెడుతూ వచ్చాడని శిరీష వాపోపోయింది. పెళ్లి మాట తీయగానే మాట మారుస్తున్నాడని, అంతే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి వేశాడని ఆరోపించింది. తనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నాడంటూ విలపించింది. ఈ బాధలన్నీ భరించలేక ధర్నాకు దిగినట్లు తెలిపింది. బాధితురాలికి మహిళా సంఘాలు కూడా మద్దతుగా నిలిచాయి. కాగా పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయింది.

## లారీ ఢీకొట్టిన బస్సులు... 40 మంది ప్రయాణికులకు గాయాలు


జోగులాంబ గద్వాల,ఫిబ్రవరి 1 : లారీని బస్సులు ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...ఉండల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా వద్ద లారీ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో తిరుపతి వెళ్తున్న బస్సు డ్రైవర్ కాళ్లు విరిగాయి. సుమారు 40 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూల్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in


# రూ.12.75 లక్షల వరకు పన్ను ఎలా పడదంటే?

**దేశంలో వేతనజీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్‌న్యూస్ చెప్పారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించక్కర్లేదని వెల్లడించారు. ప్రామాణిక తగ్గింపుతో (స్టాండర్డ్ డిడక్షన్) కలుపుకొంటే రూ.12.75 లక్షల వరకు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించనవసరం లేదని చెప్పారు. కొత్త పన్ను విధానంలో శ్లాబులు సైతం సవరించారు. అయితే, రూ.12 లక్షల వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదంటూనే రూ.4 లక్షల- రూ.8 లక్షల వరకు ఆదాయంపై 5 శాతం పన్ను వర్తిస్తుందని చెబుతుండడంతో పలువురు అయోమయానికి లోనవుతున్నారు. ఇది తెలియాలంటే పన్ను లెక్కింపు విధానం గురించి తెలియాలి.**


కొత్త పన్ను విధానంలో పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి మినహాయింపులూ ఉండవు. ఒక ఏడాదిలో వచ్చే స్థూల ఆదాయంపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక



ఉద్యోగి వేతనం ఏడాదికి రూ.12.75 లక్షలు అనుకుంటే అందులో ప్రామాణిక తగ్గింపు రూ.75 వేలు తొలగిస్తారు. ఇప్పుడు రూ.12 లక్షలను పన్ను ఆదాయంగా పరిగణిస్తారు. ఈ పరిమితి వరకు వర్తించే పన్నును ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87ఏ కింద రిబేట్‌ను మినహాయిస్తారు. అంటే మాఫీ చేసినట్లే. తాజా బడ్జెట్‌లో ఈ రిబేట్‌ను రూ.60 వేలుగా నిర్ణయించారు. కాబట్టి రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే స్థూల ఆదాయం రూ.12.75 లక్షలకు ఒక్క రూపాయి దాటినా రిబేటు వర్తించదు. పన్ను శ్లాబుల ప్రకారం పన్ను చెల్లించాల్సి వస్తుంది. ప్రస్తుతం కొత్త పన్ను విధానంలో పన్ను వర్తించని ఆదాయం రూ.7.75 లక్షలుగా (ప్రామాణిక తగ్గింపు రూ.75వేలుతో కలిపి) ఉంది. సెక్షన్ 87ఏ కింద రిబేట్ రూ.25వేలుగా ఉంది.

### రూ.12 లక్షల ఆదాయంపై పన్ను లెక్కింపు ఇలా..

ఆదాయపు పన్ను లెక్కింపును మరింత సులభంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. వ్యక్తి ఆదాయం రూ.12.75 లక్షలు అనుకుందాం. రూ.75 వేలు ప్రామాణిక తగ్గింపును మినహాయిస్తే పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ.12. లక్షలు అవుతుంది. దీనిపై శ్లాబుల ప్రకారం పన్ను వర్తింపజేస్తే దాదాపు రూ.60 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అదెలాగంటే.. రూ.0-4 లక్షలు - సున్నాబీ రూ.4- 8 లక్షలు - 5 శాతం (రూ.20 వేలు) రూ.8-12 లక్షలు - 10 శాతం (రూ.40 వేలు). అంటే మొత్తం రూ.60 వేలు వాస్తవానికి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సెక్షన్ 87ఏ కింద రిబేట్ మినహాయిస్తే చెల్లించాల్సి పన్ను సున్నా అవుతుంది.



### శ్లాబుల మార్పుల వల్ల ఎవరికెంత లాభం?

కొత్త పన్ను విధానంలో తాజా మార్పుల వల్ల రూ.12 లక్షల ఆదాయం పొందుతున్నవారికి రూ.80వేలు మేర ఆదాయపు పన్ను లబ్ధి చేకూరుతుందని నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. రూ.18 లక్షలు ఆదాయపు పొందుతున్న వారికైతే రూ.70 వేలు (ప్రస్తుతం 30 శాతం పన్ను అమలౌ తోంది) మేలు చేకూరుతుందన్నారు. అదే రూ.25 లక్షలు ఆదాయం ఉన్న వారికి సవరించిన శ్లాబుల ప్రకారం దాదాపు రూ.1.10 లక్షలు లబ్ధి జరుగుతుందన్నారు. దీనివల్ల ప్రత్యక్ష పన్ను వసూళ్ల రూపంలో లక్ష కోట్ల రూపాయలు, పరోక్ష పన్నుల రూపంలో రూ.2600 కోట్లు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# కృత్రిమ మేధ రేసులోకి భారత్..!

ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధ(ఏఐ)లో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా.




### భారత్ అడుగులు..

ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. "ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్ట్స్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది.

### ప్రస్తుతం భారత్ ఎక్కడ..?

ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన దెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు.

### దూసుకెళుతున్న అమెరికా, చైనా..

2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# కొత్త పన్ను శ్లాబులతో రూ.1.10లక్షల ఆదా

## మీ ఆదాయానికెంత?

కొత్త పన్ను విధానాన్ని కేంద్రం మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. రూ.12 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి పన్నూ ఉండబోదని ప్రకటించింది. దీంతో ఏడాదికి రూ.12 లక్షలు ఆదాయం సంపాదిస్తున్న వారు రూ.80 వేలు వరకు ఆదా చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం గణాంకాలు చెబుతున్నాయి. అదే ఏడాదికి రూ.24 లక్షలు, అంతకంటే ఎక్కువ సంపాదిస్తుంటే రూ.1.10 లక్షల కంటే ఎక్కువ ఆదా చేసుకోవచ్చని కేంద్రం చెబుతోంది. ఈ మేరకు ఏయే ఆదాయ వర్గాలకు ఎంతెంత లబ్ధి చేకూరుతుందో ఓ టేబుల్‌ను విడుదల చేసింది.




### రూ.12.75 లక్షల వరకు పన్ను ఎలా పడదంటే?

2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.12.75 లక్షల వరకు (రిబేట్‌తో కలుపుకొని) ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఆపై ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా రిబేట్ వర్తించదు. కాబట్టి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీ వార్షికాదాయం 13 లక్షలు అనుకుంటే రూ.25వేలు ఆదా చేసుకోవచ్చని కేంద్రం చెబుతోంది. రూ.14 లక్షలైతే రూ.30వేలు, రూ.15 లక్షలైతే రూ.35వేలు, రూ.16 లక్షలైతే రూ.50వేలు, రూ.17 లక్షలైతే రూ.60వేలు ఆదా చేసుకోవచ్చని చెబుతోంది. రూ.18 లక్షల వార్షికాదాయం ఉన్నవారు రూ.70వేలు, రూ.19 లక్షల వార్షికాదాయం ఉన్న వారు రూ.80వేలు, రూ.20 లక్షలైతే రూ.90వేలు మిగులుతుంది. రూ.21 లక్షలు వార్షికాదాయం ఉంటే రూ.95వేలు, రూ.22 లక్షలుంటే రూ.1 లక్ష, రూ.23 లక్షలుంటే రూ.1.05 లక్షలు, రూ.24 లక్షలు ఆపై మొత్తంపై రూ.1.10 లక్షల వరకు ఆదా అవుతుందని చెబుతోంది.



# ఎన్‌పీఎస్ వాత్సల్యకు పన్ను ప్రయోజనాలు.. వారికి మాత్రమే!

ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం చందాదారులకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్‌న్యూస్ చెప్పారు. ఎన్‌పీఎస్ చందాదారుల తరహాలో సెక్షన్ 80సీసీడీ (1బి) కింద పన్ను ప్రయోజనాలను కల్పించారు. ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో పన్ను ప్రయోజనాలను జోడించింది. అయితే, పాత పన్ను చెల్లింపుదారులకు మాత్రమే. కొత్త పన్ను విధానంలో ఈ మినహాయింపులు వర్తించవు. పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షలతో పాటు సెక్షన్ 80సీసీడీ(1బి) కింద అదనంగా ఎన్‌పీఎస్ కింద చేసే చెల్లింపులకు రూ.50వేలు మినహాయింపు పొందొచ్చు. ఇదే మినహాయింపు ఇకపై ఎన్‌పీఎస్ వాత్సల్యకు కూడా వర్తిస్తుంది. అంటే చిన్నారుల పేరు మీద తల్లిదండ్రులు లేదా గార్డియన్ చెల్లింపులు చేస్తే పాత పన్ను విధానంలో గరిష్ఠంగా రూ.50వేల వరకు మినహాయింపు పొందొచ్చు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారి కోసం గత బడ్జెట్‌లో ఈ ఎన్ఎపీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రకటించారు. సెప్టెంబర్‌లో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. 18 ఏళ్లలోపు మైనర్ల పేరు మీద దీన్ని తెరవొచ్చు. కనీసం రూ.1000తో మదుపు చేయొచ్చు. పిల్లల వయసు 18 ఏళ్లు దాటాక అది సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా మారుతుంది. పదవీ విరమణ తర్వాత (60 ఏళ్లు) ఎన్‌పీఎస్ నిధిలో 60 శాతాన్ని ఒకేసారి వెనక్కి తీసుకోవచ్చు. మిగతా 40 శాతంతో తప్పనిసరిగా యాన్యుటీ పథకాలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా పదవీ విరమణ తర్వాత పింఛను పొందేందుకు వీలవుతుంది.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. బడ్జెట్ నేపథ్యంలో ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. రోజంతా లాభ-నష్టాల మధ్య కదలాడిన సూచీలు చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ 5 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 26 పాయింట్ల నష్టంతో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 77,637.01 (క్రితం ముగింపు 77,500.57) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. బడ్జెట్ నేపథ్యంలో తీవ్ర ఊగిసలాటకు లోనైంది. ఇంట్రాడేలో 77,006.47 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 5 పాయింట్ల లాభంతో 77,505.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 26 పాయింట్లు క్షీణించి 23,482 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, ఐటీసీ హోటల్స్, మారుతీ సుజుకీ, ఐటీసీ, ఎంఅండ్ఎం, టైటాన్, ఏషియన్ పెయింట్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టపోయాయి.



# 7 శాతం పడ్డ టాటా మోటార్స్ దేశీయ వాహన అమ్మకాలు

2025 జనవరిలో మొత్తం దేశీయ విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 7 శాతం క్షీణించి 78,159 యూనిట్లకు పడిపోయాయని, గత ఏడాది ఇదే కాలంలో 84,276 యూనిట్లు విక్రయించినట్లు టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 2025 జనవరిలో తమ మొత్తం వాహనాల పంపిణీ కూడా ఏడాది ప్రాతిపదికన 7 శాతం క్షీణించి 80,304 యూనిట్లకు పరిమితమైందని టాటా మోటార్స్ శనివారం వెల్లడించింది. 2024, జనవరిలో మొత్తం 86,125 యూనిట్లను పంపిణీ చేసినట్లు కంపెనీ పేర్కొంది. 2024, జనవరిలో 32,092 వాణిజ్య వాహనాలను విక్రయించగా 2025, జనవరిలో మొత్తం వాణిజ్య వాహనాల విక్రయాలు 31,988 యూనిట్లతో స్థిరంగా ఉన్నాయని కంపెనీ తెలిపింది. మొత్తం ప్రయాణీకుల వాహనాల పంపిణీ ఏడాది ప్రాతిపదికన 11 శాతం క్షీణించి 48,316 యూనిట్లకు చేరింది. గతేడాది జనవరిలో 54,033 యూనిట్ల పంపిణీ జరిగినట్లు సంస్థ పేర్కొంది.

# రైతులకు క్రెడిట్.. గ్రామాలకు బూస్ట్



ఆర్థిక వృద్ధికి కీలకమైన వాటిలో వ్యవసాయం ఒకటని బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆహార భద్రత లక్ష్యంతో.. సులభం గా రుణాలు అందేలా, వ్యవసాయ రంగంలో నిరుద్యోగితను పరిష్కరించేలా, వలసలు తగ్గించేలా, సాంకేతికతను మరింత అందుబాటులోకి తెచ్చేలా మంత్రి ప్రకటనలు చేశారు.

### పీఎం ధన ధాన్య కృషి యోజన..

తక్కువ ఉత్పాదకత, పంట దిగుబడి మధ్యస్థంగా ఉండే వెనకబడిన 100 జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందించే పీఎం ధన ధాన్య కృషి యోజన పథకాన్ని కేంద్రం ప్రకటించింది. దీనికింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయి. గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిల్లో పండించిన పంట నిల్వలను పెంచడం ద్వారా 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూర్చడం దీని లక్ష్యం. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఊతమిచ్చేలా అవకాశాలను సృష్టించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. దీనిద్వారా పొట్టచేత పట్టుకొని వలస పోయేవారికి తగ్గించగలుగుతామని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు.

### కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు..

రైతులకు పంట సాగు కోసం పెట్టుబడులు అవసరమైనప్పుడు అధిక వడ్డీ రేట్లతో అప్పులు చేయకుండా తక్కువ వడ్డీకే సమయానుసారం రుణాలు అందిస్తాయి కిసాన్ క్రెడిట్ కార్డులు. దీని పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు. వ్యవసాయం, మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో రైతులు, అవసరమైన పరికరాల కొనుగోలు, ఇతర ఖర్చులకు స్వల్పకాలిక రుణం పొందొచ్చు. దీంతో 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనుంది.

### పప్పుధాన్యాల కోసం ఆత్మనిర్భరత మిషన్..

వంట నూనెల్లో స్వయంసమృద్ధి కోసం ఎడిబుల్ ఆయిల్‌సీడ్ నేషనల్ మిషన్‌ను అమలుచేయనుంది. కంది, మినుములు, మసూర్‌లో స్వయంసమృద్ధి కోసం ఆరు సంవత్సరాల కాలానికి మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్‌ను ప్రభుత్వం తీసుకురానుంది. దీనికింద తమతో ఒప్పందాలు చేసుకున్న రైతుల నుంచి కేంద్ర ఏజెన్సీలు ఈ పప్పులను కొనుగోలు చేస్తాయి.

# త్వరలో అసెట్ మానిటైజేషన్ జాబితా విడుదల : డీఈఏ

ప్రస్తుతం ప్రభుత్వ సంస్థల వద్ద పడిఉన్న ఆస్తులను మానిటైజ్ చేసి ఆదాయం సంపాదించే కార్యక్ర మాన్ని కొనసాగిస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ సెక్రటరీ అజయ్ సేథ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన జాబితాను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. అదే సమయంలో నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లోకి నిధుల రాక పెరిగితే మార్కెట్ నుంచి రుణ సేకరణలు తగ్గుముఖం పడతాయన్నారు. తాజాగా కేంద్ర ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో మాత్రం ఆస్తుల విక్రయం, అసెట్ మానిటైజేషన్ నుంచి రూ.47 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. గతేడాది ఆశించిన రూ.50 వేల కోట్ల కంటే ఇది తక్కువ కావడం గమనార్హం. ప్రత్యేకంగా ప్రభుత్వ ఆస్తుల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను పెట్టుకోకూడదన్న వ్యూహాన్ని ఈ బడ్జెట్‌లోనూ కొనసాగించారు. ఐడీబీఐ బ్యాంక్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతుంది. ఇప్పటికే బిడ్డర్లు గుర్తించి రిజర్వ్ బ్యాంక్ ఆమోదించడంతో 2026 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇది ముందుకెళుతుందని స్పష్టమైంది. ఇక బీఈఎంఎల్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్, ప్రాజెక్ట్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియాలో వాటాల విక్రయాలు కొనసాగుతాయి. ఇక కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ మొదలుకాలేదు. భారత్ పెట్రోలియం, పవన్ హాన్స్‌కు సంబంధించినవి మాత్రం పక్కనపెట్టారు.



# కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదం

## ఇప్పటి వరకు ఏం జరిగిందంటే?

**కంకషన్ సబ్‌స్టిట్యూట్.. ఈ పదం ఇప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచింది. ఈ స్థానంలో వచ్చిన ప్లేయర్ పెద్దగా ప్రభావం చూపించకపోతే అసలు చర్చే ఉండేది కాదు. కానీ, భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన పోరులో యువ పేసర్ హర్షిత్ రాణా అదరగొట్టేయడం.. టీమ్‌ఇండియా గెలవడంలో కీలకపాత్ర పోషించడం ప్రత్యర్థి జట్టు మాజీలకు కంటగింపుగా మారింది. సరైన విధానం పాటించలేదని ఆక్షేపించడం మొదలుపెట్టారు. అసలు ఎందుకు ఇలా అయింది? ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయి? గతంలో ఇలా 'కంకషన్'గా వచ్చిన ప్లేయర్లు అద్భుతాలు సృష్టించిన సందర్భాలు ఏమైనా ఉన్నాయా? వాటిపై ఓ లుక్కేద్దాం.**




ఇంగ్లండ్‌తో నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ విజయం కోసం పోరాడింది. ఓ దశలో ఓటమి తప్పదేమోనని అభిమానుల్లో ఆందోళన నెలకొంది. అప్పుడు బంతిని అందుకొన్న యువ పేసర్ హర్షిత్ రాణా తన తొలి ఓవర్‌లోనే డేంజరస్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత మరో రెండు వికెట్లు పడగొట్టాడు. భారత్ గెలుపు సంబరాలు చేసుకుంది. అంతకుముందే ఇంగ్లిష్ జట్టు సారథి జోస్ బట్లర్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో హర్షిత్ అద్భుతంగా ఒడిసిపట్టాడు. అప్పుడే బట్లర్‌కు డౌట్ వచ్చి హర్షిత్ ఎందుకు వచ్చాడు? అని తమ కోచ్‌ను అడిగాడు. అతడు శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాడని సమాధానం వచ్చింది. అతడు బౌలింగ్‌లోనూ సత్తా చాటడంతో ఒక్కసారిగా హర్షిత్ 'కంకషన్' రిప్లేస్‌మెంట్ తీవ్ర చర్చకు దారితీసింది. ఐసీసీ నిబంధనల ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా తీసుకొనేందుకు ప్రతి జట్టుకూ అవకాశం ఉంది. దానినే టీమ్‌ఇండియా ఉపయోగించుకుంది.

### అసలేంటి కంకషన్ సబ్‌స్టిట్యూట్..?

గతంలోనూ, ఇప్పుడూ క్రికెట్‌లో సబ్‌స్టిట్యూట్ విధానం ఉంది. ఎవరైనా ఆటగాడు గాయపడితే అతడి ప్లేస్‌లో ఫీల్డింగ్ చేసేందుకు మాత్రమే ఛాన్స్ ఉండేది. ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం లాంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ కంకషన్ రూల్‌ను తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలి. కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. అప్పటికే సదరు కంకషన్‌కు గురైన ప్లేయర్ బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేసి ఉన్నా సరే కొత్తగా వచ్చే ఆటగాడు మొదటినుంచి మళ్లీ మొదలుపెట్టే వెసులుబాటు దక్కింది. కానీ, కంకషన్‌కు గురైన సమయంలో సదరు బౌలర్‌పై నిషేధం ఉంటే మాత్రం కొత్తగా వచ్చేవారు బౌలింగ్ చేయడానికి అనర్హులు. ఈ రూల్‌ను పలు జట్లు ఇప్పటికే వినియోగించుకున్న దాఖలాలను మనం చూశాం.

### అప్పుడు వారు..

భారత్ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వాడుకోవడం ఇదేమీ కొత్త కాదు. కానీ, హర్షిత్ మాత్రం ఇలా అరంగేట్రం చేయడమే విశేషం. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో రవీంద్ర జడేజా స్థానంలో చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా భారత్ బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అప్పుడు కూడా జడేజా స్పిన్ ఆల్‌రౌండర్ కాగా.. చాహల్ స్పెషలిస్ట్ స్పిన్నర్. జడ్డూకు బదులు చాహల్ వచ్చి మ్యాచ్‌ను గెలిపించాడు. ఇక ఆస్ట్రేలియా ఆటగాడు మార్నస్ లబుషేన్ మాత్రం ఇలా కంకషన్ సబ్‌గా వచ్చి జట్టులో కీలక సభ్యుడిగా మారిపోయాడు. 2019 యాషెస్ సిరీస్‌లో రెండో టెస్టులో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్ తలకు బంతి తాకడంతో బ్యాటింగ్ చేయలేకపోయాడు. ఆ పరిస్థితుల్లో వచ్చిన లబుషేన్ 59 పరుగులు చేసి జట్టును ఓటమి నుంచి తప్పించాడు. అప్పటికి లబుషేన్ పూర్తిస్థాయి బ్యాటర్ కాకపోవడం గమనార్హం. ఇప్పుడు మిడిలార్డర్‌లో అత్యంత కీలకంగా మారిపోయాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో తొలిసారి పాకిస్థాన్ ఈ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వినియోగించుకుంది. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్‌లో పాక్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్‌ను రనౌట్ చేసే క్రమంలో తలకు గాయమైంది. అతడికి బదులు ఉసామా మిర్‌ను కంకషన్‌గా తీసుకుంది. తన తొలి ఓవర్‌లోనే దక్షిణాఫ్రికా బ్యాటర్ వాన్‌డర్‌ను ఎల్బీ చేశాడు. షాదాబ్, మిర్ ఇద్దరూ లెగ్ బ్రేక్ స్పిన్నర్లే కావడం గమనార్హం.

### భారత్ తరఫున తొలి అరంగేట్రం..

అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఏడుగురు ఆటగాళ్లు కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌తో అరంగేట్రం చేశారు. వీరిలో హర్షిత్ భారత్ తరఫున తొలి ప్లేయర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. శివమ్ దూబె హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ, ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో ఓవర్టన్ వేసిన బంతి దూబె హెల్మెట్‌ను తాకింది. దీంతో అతడి స్థానంలో రాణాకు కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అవకాశం దక్కింది. ఐసీసీ రూల్ ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయంపై అప్పీల్ చేసే హక్కు ప్రత్యర్థి జట్టుకు ఉండదు.



## దూబెకు తలనొప్పి లక్షణాలు..

### అందుకే కంకషన్ సబ్‌స్టిట్యూట్ : మోర్నీ మోర్కెల్

ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ జట్టు విజయం సాధించింది. శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన హర్షిత్ రాణా బౌలింగ్ చేశాడు. మూడు వికెట్లు తీసి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో చివరివరకూ బ్యాటింగ్ చేసిన దూబెకు సడెన్‌గా ఎందుకు కంకషన్ అవసరమయ్యాడు? హర్షిత్‌ను ఎందుకు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమాధానం ఇచ్చాడు. అలాగే షమీకి చివరి టీ20 మ్యాచ్‌లో ఆడించే అవకాశం ఉందని వెల్లడించాడు.

#### టీ20 మ్యాచ్‌లో ఎంట్రీపై వివాదం.. నాకూ అప్పుడే తెలిసింది: హర్షిత్ రాణా

"నాకు తెలిసి శివమ్ దూబె బ్యాటింగ్ సమయంలో హెల్మెట్‌కు బంతి తాకింది. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో కాస్త తలనొప్పి లక్షణాలు మొదలైనట్లు తెలిపాడు. దీంతో అతడికి బదులు మరొకరి పేరును మ్యాచ్ రిఫరీకి తెలియజేశాం. సరైన సబ్‌స్టిట్యూట్ పేరును ఇచ్చాం. ఆ తర్వాత రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో హర్షిత్ (డిన్నర్ చేస్తున్నాడు. అతడు చాలా వేగంగా సిద్ధమై ఫీల్డింగ్‌కు వెళ్లాడు. అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఎవరినైనా ఆడించే అధికారం మాకు లేదు. మేం కేవలం పేరు ఇవ్వడం వరకే. ఆ తర్వాత మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకుంటారు. అది మా చేతుల్లో ఉండదు. రిఫరీ నుంచి అనుమతి రావడంతోనే ఆ ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాం" అని మోర్కెల్ తెలిపాడు.

#### షమీకి అవకాశం ఇస్తాం..

"మూడో టీ20 మ్యాచ్‌లో షమీ బౌలింగ్ చాలా బాగుంది. వార్మప్‌లోనూ చాలా చక్కగా బంతులేశాడు. దాదాపు 14 నెలల తర్వాత భారత జట్టులోకి వచ్చాడు. తప్పకుండా తదుపరి మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. అయితే, మున్ముందు ఏం జరుగుతుందో చూడాలి. కానీ, జట్టులో అతడు ఉండటం చాలా ఉత్సాహంగా ఉంటుంది. కేవలం తన పనేంటో చూసుకోవడమే కాకుండా.. కుర్రాళ్లకు మార్గదర్శిగా నిలుస్తాడు. తన అనుభవాన్ని యువ ఆటగాళ్లతో పంచుకొంటాడు" అని మోర్నీ వ్యాఖ్యానించాడు.

## స్టేడియాల ఆధునికీకరణ అంశం..

### ఇక్కడా భారత్‌పై పీసీబీ చీఫ్ అక్కసు!



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీకి టీమ్‌ఇండియాపై అవాకులు, చవాకులు పేలడం ఓ పనైపోయింది. సందర్భం ఏదైనా సరే.. దానికి భారత్‌తో ముడిపెట్టడం గమనార్హం. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి సిద్ధమవుతాయి? అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ భారత్‌పై ఆక్రోశం బయటపెట్టాడు. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. మైదానాలు ఇంకా సిద్ధం కాలేదని.. ఐసీసీ విధించిన గడువులోగా పనులు పూర్తికావడం కష్టమేనన్న వాదనా ఉంది. వాటన్నింటినీ కొట్టిపడేస్తూ.. ఫిబ్రవరి 7 నాటికల్లా గడాఫీ స్టేడియం సిద్ధమవుతుందని నక్వీ స్పష్టంచేశారు. "బయట నుంచి కామెంట్లు చేసే వ్యక్తులు తమ పరిధులను అతిక్రమిస్తున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా సిద్ధం కాలేదని.. పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందని బోర్డర్‌కు అవతలి నుంచి కూడా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా భరోసా ఇస్తున్నా. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా ఘనంగా నిర్వహిస్తాం. మేం చేసే ఏర్పాట్ల గురించి ఎన్ని విమర్శలు వచ్చినా వెనకడుగు వేయం. రాత్రింబవళ్లు పీసీబీ అధికారులు కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నాం. వారి భద్రతకు మాది బాధ్యత. టోర్నీ నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని వెల్లడించారు.

"ఫిబ్రవరి 16న లాహోర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నాం. గత సంప్రదాయాలకు భిన్నంగా ఈసారి కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్‌లు, ఫొటోషూట్‌లు ఉండవు. కొన్ని జట్లు ట్రావెలింగ్ షెడ్యూల్ కారణంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రారంభోత్సవానికి సభ్య దేశాల క్రీడా మంత్రులతో పాటు అధికారులకు ఆహ్వానం పంపిస్తాం. ఆతిథ్యదేశంగా మా బాధ్యత అదే. అందులో భారత్ ప్రతినిధులూ ఉంటారు" అని నక్వీ తెలిపారు.

## సొంతగడ్డపై తేలిపోయిన లంకేయులు



శ్రీలంకతో జరుగుతోన్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్, 242 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారూలు 654 పరుగుల భారీ స్కోర్ చేయగా.. లంక బ్యాటర్లు రెండు సార్లు బ్యాటింగ్ చేసినప్పటికీ, లీడ్‌లోకి రాలేకపోయారు. సొంతగడ్డపై పర్యాటక జట్లను పరుగులు పెట్టించే లంకేయులు.. ఆస్ట్రేలియా జట్టు వంతు వచ్చేసరికి తేలిపోయారు. తొలి టెస్టులో ఆది నుంచే ఆస్ట్రేలియన్లదే పైచేయి. టాస్ గెలవడం దగ్గర నుంచి మొదలు పెడితే.. మ్యాచ్ ముగిసిన ఆఖరి బంతి వరకూ మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. మూడో రోజు ఆటలో వరుణుడు ప్రత్యక్షమై.. రోజును పూర్తిగా తడుచిపెట్టిసి 'డ్రా' చేసుకునే అవకాశం కల్పించినా.. లంక బ్యాటర్లు దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారు.

# అతడికి రంజీలు అవసరం లేదు..

# ఒంటరిగా వదిలేయండి

### కోహ్లీకి రాయుడి మద్దతు



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 12 ఏళ్ల తర్వాత రంజీల్లో పునరాగమనం చేశాడు. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న వేళ.. ఇందులో భారీగా పరుగులు చేస్తాడని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ తరఫున ఆడిన విరాట్ చేసిన పరుగులు ఆరు మాత్రమే. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెనుకేసుకొచ్చాడు. అతడికి రంజీలు అవసరం లేదని పేర్కొన్నాడు "ప్రస్తుతం రంజీల్లో ఆడాల్సిన అవసరం విరాట్‌కు లేదు. 81 సెంచరీలు చేసిన సమయంలో అతడి టెక్నిక్ బాగానే ఉంది. అది కొనసాగించడం మంచిది. ఎవ్వరూ అతడిపై ఒత్తిడి తీసుకురావొద్దు. అతడికి సమయం కావాలి. అతడి లోపల ఉన్న జ్వాల దానంతట అదే రగులుతుంది. అతడిపై మనం నమ్మకం ఉంచాలి. గౌరవించాలి. ముఖ్యంగా అతడిని ఒంటరిగా వదిలేయాలి" అంటూ రాయుడు తన ఎక్స్ ఖాతాలో కోహ్లీకి మద్దతుగా నిలిచాడు. ఇక రంజీ మ్యాచ్‌లో విరాట్ విఫలమైనప్పటికీ.. రైల్వేస్‌పై దిల్లీ ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. అతడికి రెండో సారి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే.. విరాట్‌ను చూసేందుకు దిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియానికి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడం విశేషం. ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో కోహ్లీ తీవ్రంగా ఇబ్బంది పడ్డ విషయం తెలిసిందే. ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ బంతులను వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్‌ను సమర్పించుకుని విమర్శల పాలయ్యాడు.

### భద్రతా వైఫల్యం..

**విరాట్ కోసం మళ్లీ మైదానంలోకి దూసుకొచ్చిన ఫ్యాన్స్!**

విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటంతో దిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు భారీగా తరలి వచ్చారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ.. ఫీల్డింగ్‌ను చూసేందుకూ ఫ్యాన్స్ రావడం విశేషం. దిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత పెట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం వైఫల్యం కనిపిస్తోంది. కోహ్లీ ఫీల్డింగ్ చేస్తుండగా ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకెళ్లారు. కోహ్లీ పాదాలను తాకేందుకు ప్రయత్నించారు. తొలి రోజు ఆటలోనే ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్‌గా మారాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలూ వస్తున్నాయి. రంజీ మ్యాచ్‌లో రైల్వేస్‌పై దిల్లీ ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడో రోజు ఓవర్ నైట్ 334/7 స్కోరుతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన దిల్లీ 374 పరుగులకు ఆలౌటైంది. అనంతరం 133 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన రైల్వేస్ 114 పరుగులకే ఆలౌటైంది. దీంతో విరాట్ కోహ్లీకి రెండో సారి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు.



# సామ్ తో బాలీవుడ్ యాక్టర్

స్టార్ హీరోయిన్ సమంత.. రీసెంట్ గా సిటడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన ఆ సిరీస్ లో బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ మరో కీలక పాత్ర పోషించారు. 80-90ల కాలంలో సమాజంలో మహిళల పరిస్థితి ఏంటనేది సిరీస్ లో చక్కగా చూపించారు మేకర్స్. అదే ఇప్పుడు సామ్.. మరో యాక్షన్ థ్రిల్లర్ రక్త్ బ్రహ్మండ్: ది బ్లడీ కింగ్ డమ్ చేస్తున్న విషయం తెలిసిందే. సిటడెల్ షూటింగ్ జరుగుతుండగానే.. సమంత రక్త్ బ్రహ్మండ్ సిరీస్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఇప్పటికే టాక్ వచ్చింది. నెట్ ఫ్లిక్స్ ఒరిజినల్ సిరీస్ గా వస్తున్న రక్త్ బ్రహ్మండ్ కు తుంబాద్ ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్, సిటడెల్ సిరీస్ ల డైరెక్టర్లు రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్నారు. అయితే ఓ రాజవంశ కుటుంబం నేపథ్యంలో రక్త్ బ్రహ్మండ్ సిరీస్ రూపొందుతున్నట్లు తెలుస్తోంది. రాజ్యం కోసం కుటుంబంలోని ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే పోరాటాలతోపాటు రాజకీయ అంశాల్లో సాగనుందని.. సామ్ యువరాణి పాత్రలో కనిపిస్తుందని టాక్ వినిపిస్తోంది. అయితే ప్రముఖ బాలీవుడ్ నటుడు ఆదిత్య రాయ్ కపూర్ రక్త్ బ్రహ్మండ్ లో సమంతతో కలిసి స్క్రీన్‌ను పంచుకోనున్నారని ఇప్పుడు తెలుస్తోంది. ఆదిత్య ఇటీవల యాక్షన్-ప్యాక్డ్ మొదటి షెడ్యూల్ ను పూర్తి చేశారని సమాచారం. తన రోల్ కోసం కత్తి యుద్ధంతోపాటు వివిధ మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందారట. ఇక రక్ష్ బ్రహ్మండ్ లో మీర్జాపూర్ ఫేమ్ అలీ ఫజల్, వామిక గబ్బి కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలీవుడ్ కు చెందిన బడా స్టార్లు కూడా సిరీస్లో భాగం కానున్నారని టాక్ వినిపిస్తోంది. కాగా 2025లో సిరీస్ ను రిలీజ్ చేసేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. మరి రక్త్ బ్రహ్మండ్ సిరీస్ ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో వేచి చూడాలి.



## శ్రీలీల డ్యాన్స్ వీడియో.. ఏం గ్రాస్ ఉందిరా బాబు!

టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల డ్యాన్స్ గురించి అందరికీ తెలిసిందే. ఏ సాంగ్ కు ఆమె చిందులేసినా.. అదిరిపోతుందంతే.. అంతలా డ్యాన్స్ లో తన గ్రాస్ ను చూపిస్తుంది. అటు అందాలు.. ఇటు హావాభావాలతో ఉర్రూతలూగిస్తుంది. అలా తన డ్యాన్స్ తో వేరే లెవెల్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది ముద్దుగుమ్మ. రీసెంట్ గా పుష్ప 2: ది రూల్ మూవీలో కిస్సిక్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ తో అదిరిపోయే స్టెప్పులు వేసి మైండ్ బ్లాక్ చేసింది. తన ఎక్స్ప్రెషన్స్ తో ఫిదా చేసిందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. తాజాగా శ్రీలీల డ్యాన్స్ వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పొట్టి డ్రెస్ వేసుకున్న శ్రీలీల.. క్రేజీ సాంగ్ కు చిందులేస్తూ కనిపించింది. ఫుల్ గా నవ్వుతూ సరదాగా చిల్ అవుతూ స్టెప్పులు వేసింది. సింపుల్ స్టెప్స్ వేసినా.. ఆమె గ్రేస్ క్లియర్ గా తెలుస్తోంది. దీంతో నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. అమ్మడి డ్యాన్స్ సూపర్ గా ఉందని.. సో నైస్ మేడమ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక శ్రీలీల కెరీర్ విషయానికొస్తే.. 2017లో చిత్రాంగద మూవీతో టాలీవుడ్ కు బాలనటిగా పరిచయమైంది. ఆ తర్వాత పెళ్లి సంద%ణ% సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వెంటనే మాస్ మహారాజా రవితేజ ధమాకా మూవీలో ఛాన్స్ అందుకుని సత్తా చాటిందనే చెప్పాలి. తన అందం, అభినయంతో అందరినీ మెప్పించింది.



## పూజ.. మరో ‘లక్కీ’ ఛాన్స్ కొట్టినట్లు ఉందే!

టాలీవుడ్ బుట్ట బొమ్మ పూజా హెగ్డేకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఒక లైలా కోసం మూవీ తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన పూజ.. తక్కువ టైమ్ లోనే ఇండస్ట్రీలో ఫుల్ పాపులర్ అయిపోయింది. స్టార్ హీరోయిన్ రేంజ్ కు ఎదిగిపోయింది. కానీ కొంతకాలంగా వరుస ఫ్లాపులు ఎదుర్కొంటున్న ఆమె.. సరైన హిట్ కోసం వెయిట్ చేస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో రాధే శ్యామ్, దళపతి విజయ్ తో బీస్ట్, చిరంజీవితో ఆచార్య సినిమాలు చేసి వరుసగా ఫ్లాపులు అందుకుంది పూజ. ఆ తర్వాత బాలీవుడ్ లోకి వెళ్లి రణవీర్ సింగ్ తో సర్కస్, సల్మాన్ ఖాన్ తో కిసీ కా భాయ్ కిసీ కి జాన్ మూవీస్ చేసినా.. అక్కడ కూడా సరైన హిట్ ను సంపాదించుకోలేకపోయింది. దీంతో ఐదు ఫ్లాప్స్ ఆమె ఖాతాలో చేరాయి. అలా వరుస డిజాస్టర్స్ తో సతమతమైన అయిన పూజ.. ఇప్పుడు మళ్లీ కమ్ బ్యాక్ ఇవ్వాలని ట్రై చేస్తోంది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో సూర్య రెట్రో మూవీలో యాక్ట్ చేస్తున్న అమ్మడు.. దళపతి విజయ్ చివర సినిమా అయిన జన నాయగన్ లో లీడ్ రోల్ లో కనిపించనుంది. రెట్రో, జన నాయగన్‌తోపాటు బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో దేవ, వరుణ్ ధావన్‌తో హై జవానీ తో ఇష్క్ హెూనా హై సినిమాలు చేస్తోంది. అదే సమయంలో పూజ ఇప్పుడు మరో లక్కీ ఛాన్స్ అందుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తో జత కట్టనున్నట్లు ఇప్పుడు జోరుగా ప్రచారం సాగుతోంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com